www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 11 మార్చి 2025 5

ఏలూరు

ఆదివాసీలకు న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఎ వద్ద సోమవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఐటిడిఎ పరిధిలోని ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు ఐటిడిఎకు చేరుకుని వారితో మాట్లాడారు. వారి డిమాండ్స్ విని, రెండు రోజుల్లో మీ డిమాండ్స్ పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ రాములునాయక్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు మొడియం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు సమస్యలు వివరిస్తున్న నేతలు

ఆక్వాకు 'భరోసా' కరువు..!

అప్పులఊబిలో కూరుకుపోతున్న ఆక్వా రైతులు

మేత, మందుల ధరలు పెరుగుదల, నాణ్యమైన సీడ్ కరువు

పెట్టుబడులు తడిసి మోపెడు.. పంటకు దక్కని ధర

దిక్కుతోచని స్థితిలో పోరుబాటకు దిగిన రైతులు

కిలో రొయ్యకు ఖర్చు రూ.270.. ధర మాత్రం రూ.230

పదెకరాలు దాటిన ఆక్వాచెరువుకు విద్యుత్ సబ్సిడీ నిల్

రేపు ఆకివీడులో ఆక్వారైతుల భారీ సమావేశం

భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆక్వా రైతులకు భరోసా లేకుండా పోయింది. పండించిన పంటకు సరైన ధర దక్కకపోవడం, మేత, మెడిసిన్ ధరలు పెరిగిపోవడం, నాణ్యమైన సీడ్ దొరక్క ఆక్వా రైతులు పడుతున్న కష్టాలు రోజురోజుకూ వర్ణనాతీతంగా మారుతున్నాయి. ఆక్వాసాగు చేయాలంటేనే భయపడే పరిస్థితికి రైతులు చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఆశించిన ఆక్వా రైతులకు నిరాశే మిగిలింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 2.90 లక్షల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో లక్షా 32 వేల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో లక్షా 60 వేల ఎకరాల్లో ఆక్వాసాగు సాగుతోంది. రెండు జిల్లాల్లో దాదాపు లక్షన్నర ఎకరాలకు పైగా రైతులు రొయ్యల సాగు చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడినా అప్పులు తప్ప చిల్లిగవ్వ లేకపోవడంతో ఆక్వా రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ప్రభుత్వానికి డాలర్లు తెచ్చే ఆక్వా సాగు గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న ఆవేదన రైతుల్లో నెలకొంది. దీంతో గత కొన్ని రోజులుగా పాలకొల్లు, వీరవాసరం, భీమవరం, ఆకివీడు వంటి మండలాల్లో ఆక్వా రైతులు తమ సమస్యలపై ఆందోళనలు చేసి అధికారులకు వినతిపత్రాలు సైతం ఇవ్వడం జరిగింది. తమ సమస్యలపై పెద్దఎత్తున పోరాటం చేస్తే తప్ప ప్రభుత్వం దిగిరాదని భావించి బుధవారం ఆకివీడులో ఆక్వా రైతులంతా భారీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. మండలాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకుని ఇక నుంచి ఆక్వా సమస్యలపై పోరాడే విధంగా భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకోవాలన్న అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది.

కొండెక్కిన మేత, మందులు ధరలు.. పంటకు ధర పతనం

ముడిసరుకు ధరలు తగ్గినా మేత ధరలు మాత్రం తగ్గడం లేదు. సోయాబీన్ టన్ను ధర లక్షా ఐదు వేల రూపాయల వరకూ ఉంది. మిగిలిన మేత ధరలు సైతం అదేస్థాయిలో ఉండడంతో ఆక్వా రైతులకు మేత కొనుగోలు భారంగా మారింది. మందులకు సంబంధించి మినరల్స్ టన్ను ధర రూ.80 వేల నుంచి రూ.90 వేల వరకూ పలుకుతోంది. వనామీ రొయ్య మేత ధరలు గతంలో టన్ను రూ.45 వేలు ఉండగా ఏకంగా రూ.లక్షా ఐదు వేల వరకూ పెరిగిపోయింది. దీంతో రైతులకు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఎకరాకు రొయ్యల చెరువుకు రూ.ఐదు నుంచి రూ.ఆరు లక్షల వరకూ ఖర్చవుతున్నట్లు ఆక్వారైతులు చెబుతున్నారు. మేత, మందుల ధరలు పెరిగిపోయి పెట్టుబడి భారీగా అవుతుంటే.. పండిన పంటకు మాత్రం ధర ఉండడం లేదు. వంద కౌంట్ కిలో మొన్నటి వరకూ రూ.260 ఉండగా ప్రస్తుతం రూ.230కి పడిపోయింది. 40 కౌంట్ ధర కిలో రూ.420 నుంచి రూ.360లకు దిగిపోయింది. 50 కౌంట్ ధర రూ.380 నుంచి రూ.350 తగ్గిపోయింది. కిలో రొయ్యకు రూ.270 ఖర్చవుతుంటే ధర మాత్రం కిలోకు రూ.230 ఉంది. దీంతో ఆక్వా రైతులకు ఏవిధంగా మిగులు ఉంటుందో ప్రభుత్వం చెపాల్సి ఉంది. ఆక్వా సీడ్స్‌పై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా పోయింది. దీంతో నాణ్యమైన సీడ్ దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొంది.

విద్యుత్ సబ్సిడీ కొందరికే..

ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50లకే ఇస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. విద్యుత్ సబ్సిడీ అందరికీ ఇవ్వకుండా కొందరికి మాత్రమే ఇస్తోంది. పదెకరాలు దాటిన చెరువులకు సబ్సిడీ లేకుండా చేశారు. రొయ్యల సాగు ఖర్చుతో కూడుకుంది. దీంతో ఇద్దరు ముగ్గురు రైతుల కలిసి పదెకరాల చెరువు లీజుకు తీసుకుని సాగుచేస్తుంటారు. వారికి విద్యుత్ సబ్సిడీ మాత్రం ఇవ్వడం లేదు. దీంతో రైతుల భారీగా కరెంటు బిల్లులు చెల్లించాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్సఫర్ ఏర్పాటుకు ఇచ్చే సబ్సిడీ సైతం ఇవ్వడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అదనపు ఛార్జీల కింద భారీగా వడ్డన విధిస్తున్నారంటూ రైతులు ఘొల్లుమంటున్నారు. ఇన్ని కష్టాల మధ్య ఆక్వా సాగు ఏవిధంగా చేయాలంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆక్వా రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించాలని అంతా కోరుతున్నారు. ప్రభుత్వం ఆక్వా రైతులకు న్యాయం చేస్తుందో లేదో చూడాల్సి ఉంది.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వితోపాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నాణ్యత గల ఎండార్స్‌మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని మండల ప్రత్యేకాధికారులు ఆయా మండలాల్లో పి4 సర్వే, ఎంఎస్ఎంఐ సర్వే పురోగతిని పర్యవేక్షించాలన్నారు. మూడో శనివారం ఆయా కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. జంగారెడ్డిగూడెం మండల గురవాయిగూడేనికి చెందిన వామిశెట్టి రమేష్ తమ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి క్రమబద్ధీకరించాలని ఫిర్యాదు చేశాడు. ముసునూరు మండలం గోపవరంకు చెందిన కొయ్యూరి తిరుపతమ్మ అర్జీనిస్తూ తమ భూమిని ఆన్‌లైన్ చేసి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. ఏలూరు లంకపేటకు చెందిన అముజూరి సింహాచలం అర్జీనిస్తూ తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లేరు 5వ కాంటూరు పరిధిలో..

అభయారణ్యం సరిహద్దులు గుర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

కొల్లేరు 5వ కాంటూరు పరిధిలోని అభయారణ్యం సరిహద్దులు గుర్తించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశం హాల్లో సోమవారం కొల్లేరు 5వ కాంటూర్ పరిధిలోని అభయారణ్యం సరిహద్దులు అంశంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిఒ 120ను అనుసరించి కొల్లేరు 5వ కాంటూరు పరిధిలోని అభయారణ్యం సరిహద్దుల సర్వేను రెవెన్యూ, సర్వే, అటవీశాఖల సిబ్బందితో సర్వే బృందాలను నియమించి నిర్దేశించిన సమయంలోగా జిఒ ప్రకారం కొల్లేరు 5వ కాంటూరు పరిధిలోని అభయారణ్యం సరిహద్దులు నిర్ణయించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, అటవీ శాఖాధికారులు ఆశా కిరణ్, పి.విజయ, ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, తహశీల్దారు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై అడుగడుగునా నిర్బంధం..

ఎక్కడికక్కడ అడ్డగింత

జిల్లాలో వెల్లువెత్తిన నిరసనలు

ఏలూరు అర్బన్ : వట్లూరు టోల్‌గేట్ వద్ద అంగన్‌వాడీల నిరసన

తమ సమస్యలు పరిష్కరించాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంపై కూటమి ప్రభుత్వం నిర్బంధకాండ ప్రయోగించింది. అంగన్‌వాడీలు మండల కేంద్రాల్లోనూ, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ, టోల్ గేట్ల వద్ద వాహనాల్లో వెళ్తున్న వారిని అడ్డుకుని సమీప పోలీస్ స్టేషన్లకు తరలించి నిర్బంధించారు. ఈ నిర్బంధాన్ని అధిగమించి పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు విజయవాడ చేరుకుని ధర్నాలో పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కూటమి ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ అంగన్‌వాడీలు జిల్లాలో పలు చోట్ల నిరసనలు చేపట్టారు.

నిడమర్రులో..

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అంగన్‌వాడీ వర్కర్స్ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సోమవారం చలో విజయవాడ వెళ్తున్న నేపథ్యంలో ఏలూరు జిల్లాలో పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించారు. ఏలూరు కొత్త బస్టాండ్, ఏలూరు రైల్వే స్టేషన్లలో అనేక మందిని నిర్బంధించడంతోపాటు కలపర్రు టోల్‌గేట్ వద్ద బస్సుల్లో విజయవాడ వెళ్తున్న అనేక మంది అంగన్‌వాడీలను బలవంతంగా దించేశారు. దీంతో అంగన్‌వాడీలు కలపర్రు టోల్‌గేట్ వద్ద బైఠాయించి పోలీసుల చర్యలకు నిరసనగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని సిఐటియు ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం నుంచి పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడీ వర్కర్లకు ఫోన్లు చేసి బెదిరింపులు చేశారని విమర్శించారు. పోలీసులు అప్రజాస్వామికంగా, నిరంకుశంగా ముఖ్య నాయకులకు ఫోన్ చేసి బెదిరించారన్నారు. కైకలూరు రైల్వేస్టేషన్, ఏలూరు రైల్వే స్టేషన్లో, చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో 60 మందిని నిర్బంధించారన్నారు. ఏలూరు కొత్త బస్టాండ్‌లో అనేకమంది అంగన్‌వాడీలను పోలీసులు ఆపారని, కలపర్రు టోల్‌గేట్ వద్ద ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ వందల మంది అంగన్‌వాడీలను నిర్బంధించారన్నారు. జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు చెందిన అంగన్‌వాడీలను అశ్వరావుపేట బోర్డర్లో ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. నిర్బంధాలను అధిగమించి ఏలూరు జిల్లా నుంచి సుమారు రెండు వేల మందికి పైగా అంగన్‌వాడీలు చలో విజయవాడకు తరలివెళ్లారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి వారి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

చింతలపూడిలో..

చింతలపూడి: కూటమి ప్రభుత్వం చేతకాని తనమని సిపిఎం నాయకులు రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం అంగన్‌వాడీలపై ప్రభుత్వ నిర్బంధకాండకు వ్యతిరేకంగా, సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని చింతలపూడి అంగన్‌వాడీ జెఎసి కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి బోసుబొమ్మ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారాకోకు సిఐటియు, ఎఐటియుసి సంఘాలు, సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతు తెలిపాయి. ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు, రైతు సంఘం నాయకులు కాలేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కె.గురవయ్య, సిఐటియు నాయకులు ఆర్.ధర్మారావు, హమాలీ నాయకులు శివ, చిన్నారావు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరం : 42 రోజులు అంగన్‌వాడీలు సుదీర్ఘంగా పోరాడి సాధించిన సమ్మెకాలపు డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి పిఎల్ఎస్.కుమారి, సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలను, సిఐటియు నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా నిర్బంధించడాన్ని నిరసిస్తూ స్థానిక ఏటిగట్టు వద్ద మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పిఎల్ఎస్.కుమారి, సిపిఎం మండల కార్యదర్శి కారం.భాస్కర్ మాట్లాడారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన నాయకులు, అంగన్వాడీలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు సాయిలక్ష్మి, పద్మ, ఉమా, సత్యవాణి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సముద్రాల సాయికృష్ణ పాల్గొన్నారు.

నిడమర్రు : అంగన్‌వాడీలపై ప్రభుత్వం నిర్బంధం కాండ ప్రయోగించడాన్ని సిఐటియు మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. అనంతరం నిడమర్రు మెయిన్ రోడ్డులో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడారు. నాగమణి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, విజయకుమారి, అరుణ, కరుణ కుమారి మాట్లాడారు.

జీలుగుమిల్లి : చలో విజయవాడకు మండలంలోని జీలుగుమిల్లి, కామయ్యపాలెం సెక్టార్ నుంచి పలువురు కార్యకర్తలు వివిధ వాహనాల్లో తరలివెళ్లారు. చలో విజయవాడకు వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధించడం దుర్మార్గమని సిఐటియు మండల కార్యదర్శి కొండలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోలవరంలో మానవహారం

జాతీయ రహదారిపై మరో బస్సు బోల్తా

15 మందికి గాయాలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు శివారు ఆశ్రం హాస్పిటల్ వద్ద సోమవారం తెల్లవారుజామున యోలో ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది గాయాలపాలయ్యారు. పోలీసులు, హైవే సిబ్బంది, 108 సిబ్బంది సంయుక్తంగా కృషి చేసి క్షతగాత్రులను ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఏలూరు రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యోలో ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు విశాఖపట్నం నుంచి గుంటూరుకు 49 మంది ప్రయాణికులతో ఆదివారం రాత్రి బయలుదేరింది. ఈ బస్సు ఆశ్రం ఆసుపత్రి సమీపానికి సోమవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో చేరుకుంది. అదే సమయంలో బస్సు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కి ఒక్కసారిగా ఎగిరి బోల్తా పడింది.

బోల్తా పడిన బస్సు

బస్సులో ప్రయాణిస్తున్న 15 మందికి గాయాలయ్యాయి. వారిలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు ప్రమాదం జరిగే సమయంలో ప్రయాణికులంతా నిద్రలో ఉన్నారు. అయితే ఓ మహిళ మాత్రం తాను మెలకువగానే ఉన్నానని, బస్సు వేగంగా వెళ్లి ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వివరాలు తెలిపింది. బస్సు బోల్తా పడడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు, 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. వెంటనే మూడు అంబులెన్సులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఏలూరు రూరల్ ఎస్ఐ దుర్గాప్రసాద్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయక చర్యలు అందించారు. బస్సు బోల్తా పడడంతో ఒక్కసారిగా ట్రాఫిక్ జామ్ అయింది. గాయాలు కాని ప్రయాణికులను అప్పటికప్పుడు వేరే వేరే వాహనాల్లో గమ్యస్థానాలకు తరలించారు స్వల్ప గాయాలైనవారిని ప్రాథమిక చికిత్స అనంతరం వారి స్వస్థలాలకు వెళ్లేందుకు అధికారులు సహకరించారు. గాయపడిన వారంతా విశాఖపట్నం, గుంటూరు, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన వారుగా గుర్తించారు. గాయాలపాలైన వారిలో మహిళలు, బాలురు కూడా ఉన్నారు. ఈ ఘటనపై ఏలూరు రూరల్ ఎస్ఐ దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏజెన్సీలో భూ సమస్యలు పరిష్కరించాలి

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

సిపిఎం ఆధ్వర్యాన ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా

ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఏజెన్సీ భూ సమస్యలు పరిష్కరించాలని, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.రామకృష్ణ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు సాగు చేస్తున్న ఎల్‌టిఆర్ భూములపై రెవెన్యూ అధికారులు చట్టానికి విరుద్ధంగా పోలీస్ ప్రొటెక్షన్ ఆర్డర్లతో గిరిజనులను వేధిస్తున్నారన్నారు. బుట్టాయగూడెం మండలం మర్లగూడెం, ఇనుమూరు, జైనవారిగూడెం, జీలుగుమిల్లి మండలం సిరివారిగూడెం గ్రామాల్లోని సుమారు 150 ఎకరాలుపైగా ఎల్‌టిఆర్ భూములను గిరిజనులు గత 25 సంవత్సరాల నుంచి సాగు చేసుకుని జీవిస్తున్నారని ఈ భూములపై బుట్టాయగూడెం, జీలుగుమిల్లి తహసిల్దార్ల గిరిజనేతరులతో కుమ్మక్కై, గిరిజనులు వేసిన పంటలను దౌర్జన్యంగా దున్నివేశారన్నారు. ఒక్క గిరినేతర భూస్వామిపైన కేసు నమోదు చేయలేదని, గిరిజనుల మీద తప్పుడు కేసులు నమోదుచేసి వేధిస్తున్నారన్నారు. రెవెన్యూ తగాదాల్లోని పోలీసువారి జోక్యంతో బాగా పెరిగిందని భూములకు సంబంధించిన రికార్డు వెరిఫికేషన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి చూపించమని వేధిస్తున్నారన్నారు. స్థానిక ఎంఎల్ఎ చిర్రి బాలరాజు గిరిజనేతర భూస్వాములకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ బుట్టాయగూడెంలోని ఇళ్ల స్థలాలకు సర్వేచేసి ప్రభుత్వ భూమి గిరిజనులకు అప్పచెప్పమని అధికారులను ఆదేశించినప్పటికీ కనీసం ఇప్పటివరకు బుట్టాయగూడెం తహశీల్దార్ కనీసం అటువైపు చూడటం లేదన్నారు. జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లోని గిరిజనులకు చెందిన రికార్డు వెరిఫికేషన్ చేయకుండా ఏకపక్షంగా రెవెన్యూ అధికారులు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇచ్చి గిరిజనులను వేధిస్తున్నారని, వాటి ఆధారంగా పోలీసువారు భూముల్లోకి వచ్చి తప్పుడు కేసులు నమోదుచేసి గిరిజనులను భయభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు. వీటిని తక్షణమే ఆపకపోతే మాత్రం పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తెల్లం దుర్గారావు, ఎం.జీవరత్నం, మండలాల నాయకులు పోలోజు నాగేశ్వరరావు, జి.సూర్యకిరణ్, అందుగుల ప్రభాకర్, చంద్రు బుల్లెమ్మ, కన్నమ్మ, గిరిజన జ్యోతి నాయకులు నాగేశ్వరరావు నాయకత్వం వహించారు. ఈ ధర్నాలో వందలాది మంది గిరిజనులు పాల్గొన్నారు. తొలుత తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ రమణకు వినతిపత్రం అందించి సమస్యలను వివరించారు. ఆమె స్పందిస్తూ నెలరోజుల్లో రెవెన్యూ అధికారులతో ఈ సమస్యలపై సంయుక్త సమావేశం నిర్వహిస్తామని ఉభయ రికార్డులు పరిశీలన చేస్తామని, బుట్టాయగూడెం ఇళ్లస్థలాల్లో సరిహద్దులు నిర్ణయిస్తామని, పోలీసుల జోక్యం నివారించేలా చర్యలు తీసుకుంటామని, ప్రొటెక్షన్ ఆర్డర్లపై కూడా తగు నిర్ణయం తీసుకుంటామని గిరిజనులకు తగు న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

కోకో గింజల కొనుగోలు సమస్యలు పరిష్కరించండి

కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించండి

రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం ముందు కోకో రైతుల ధర్నా

ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సివి హరినాథ్ రెడ్డికి వినతి పత్రం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

కోకో గింజల కొనుగోలు సమస్యను పరిష్కరించాలని, కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులోని రాష్ట్ర ఉద్యాన శాఖ కార్యాలయం ముందు కోకో రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సివి హరినాథ్ రెడ్డికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్,కోకో రైతుల సంఘం నాయకులు బొల్లు రామకష్ణ,జె.కాశీ బాబు, కోనేరు సతీష్ బాబు,బోళ్ళ వెంకట సుబ్బారావు మాట్లాడారు. కోకో గింజలు కొనుగోలు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కోకో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన చేశారు. కంపెనీలు విదేశాల నుండి కోకో గింజలు దిగుమతి చేసుకున్నామని రైతులను బెదిరిస్తూ,కంపెనీలు సిండికేట్ గా మారి కోకో గింజల ధరను తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. కోకో గింజల కొనుగోలు కంపెనీలతో రైతుల సమక్షంలో చర్చలు జరిపి కిలో కోకో గింజలకు రూ. 900 ధర కల్పించాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజల దిగుమతులు తక్షణం నిలుపుదల చేయాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేయగా ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కోకో గింజల కొనుగోలు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోకో ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, కోకో రైతులు వెలిశెట్టి సోమరాజు,కె.నరేష్ పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.

ఉద్యానశాఖ అదనపు డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు నాయకులు

పది విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 17వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల పరిధిలో పరీక్షలకు వెళ్లే విద్యార్థులు కేవలం హాల్ టికెట్ చూపించి ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.ఆర్.వరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రయాణం పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో అనుమతించబడును తెలిపారు. పరీక్ష జరిగే రోజుల్లో మాత్రమే ఈ బస్సుల్లోకి ఉచితంగా అనుమతించనున్నట్లు చెప్పారు. ఈ సదవకాశాన్ని పదో తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

12న మహాధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉపాధి హామీ కూలీల పొట్ట కొడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానానికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మార్చి 12న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి కూలీల వేతన బకాయిలు విడుదల చేసి మార్చి 12న జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలతో విజయవాడలో జరుగుతున్న మహాధర్నాకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

నిడమర్రు :ఉపాధి హామీ చట్టంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12వ తేదీన విజయవాడలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గవర సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని ఆదికొలను, ఎనికేపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం నేతలు కలిసి కరపత్రాలు పంపిణీ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 12వ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నా ల్లో ఉపాధి హామీ కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, లక్ష్మి, చిన్నారావు, సర్వేశ్వరరావు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నివాసాల మధ్యలో పంది కళేబరం

స్థానికుల అవస్థలు

ప్రజాశక్తి - మండవల్లి

నివాసాల మధ్యలో పంది మృతి చెంది దుర్గంధం వెదజల్లుతూ పంచాయతీ నిర్లక్ష్యాన్ని మరోసారి రుజువు చేసింది. పంచాయతీకి సమాచారం అందించినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఇటువంటి కార్యదర్శి ఉన్నారా లేరా అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితి మండల కేంద్రమైన మండవల్లిలో నెలకొంది. బిసి కాలనీ అభివృద్ధికి ఆమడ దూరం ఉండగా, పంచాయతీ నిర్లక్ష్యంతో పందుల స్వైర విహారం జరుగుతుండడంతో కాలనీ ఆవాసాలు మారిందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. కాలనీకి పందుల స్వైరవిహారం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయని, వాటి స్వైర విహారాన్ని అడ్డుకోవాలని పంచాయతీ దృష్టికి తీసుకువెళ్లినా, గ్రామసభలో అర్జీలను సమర్పించినా పంచాయతీ మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నివాసాల మధ్యలో పంది మృతి చెంది దుర్గంధం వెదజల్లుతుండడంతో పంచాయతీ దృష్టికి తీసుకెళ్లి ఐదు రోజులు గడుస్తున్నా నేటికీ చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అంటున్నారు. దుర్గంధంతో భోజనం, తాగునీరు తాగలేకపోతున్నామని, వ్యాధులు ప్రబలుతాయేమోనని భయాందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన సర్పంచి, కార్యదర్శి మండల కేంద్రంలో ఉండడం లేదని ప్రజలు చేసుకున్న దురదృష్టమని వారు స్పష్టం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పంది కళేబరాన్ని తొలగించి పందుల స్వైర విహారం వల్ల ప్రజలకు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఇఒపిఆర్‌డి శేఖర్‌ను వివరణ కోరగా పంది మృతి చెంది దుర్గంధం వెదజల్లుతున్నట్లు తన దృష్టికి రాలేదని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

అక్రమ చేపల పెంపకంపై చర్యలు కోరుతూ వినతి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

తిరుమలాపురం గ్రామం 105 ఎకరాల తామరచెరువును అక్రమంగా చేపల పెంపకాలు జరుగుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నేతలు కోరారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎ.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ తిరుమలాపురం తామర చెరువును పంచాయతీ ఆధ్వర్యంలో దండోరా వేయించి ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ పర్మిషన్, ఇరిగేషన్ వారి పర్మిషన్ లేకుండా అక్రమ పద్ధతిలో పాట జరిపి ఇప్పటికీ గ్రామపంచాయతీకి రావాల్సిన రూ.లక్షలు జమ చేయకుండా అక్రమ పద్ధతిలో నిధులు ఖర్చు చేసి చేపలు పడుతున్న వారిపై చర్య తీసుకోవాలన్నారు. చెరువుపై వచ్చిన నిధులు పంచాయతీకి జమ చేయకుండా ఖర్చు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, సిబ్బంది జరిపి నిధులు పంచాయతీకి జమ చేయాలని, చెరువులో వ్యర్థాలు వేసి నీళ్లను కలుషితం చేసినందుకు చెరువు నీళ్లను వెంటనే ల్యాబ్‌కు పంపించి టెస్ట్ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిషర్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ అధికారులు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారితో కుమ్మక్కై గ్రామ సచివాలయ కార్యదర్శి, సంబంధిత గ్రామస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే తిరుమలాపురం గ్రామంలో ఉన్న మత్స్యకారులు, పేదలను ఐక్యం చేసి చేపలను చెరువును ఆక్రమిస్తామని అధికారులను హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయం చేయాలి

ప్రజాశక్తి - ముసునూరు

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారం తింటే ఆరోగ్యకరంగా ఉంటారని మండల వ్యవసాయాధికారి కె.సూరిబాబు అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద పశ్చిమ వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రకృతి సంపద ద్వారా పండించిన పంటలను అమ్మకానికి పెట్టారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పంటలను ప్రతిఒక్కరూ పండించాలన్నారు.

పలుచోట్ల సావిత్రిబాయి పూలే వర్ధంతి

ప్రజాశక్తి - మండవల్లి

స్త్రీ బానిసత్వ విముక్తికి మార్గదర్శిని దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు కొరపాటి శాంతారావు ఎల్ఎస్.భాస్కరావు స్పష్టం చేశారు. సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి.గాంధీ, జి.నాగయ్య, జి.మురియన్న, శాంతారావు, రమేష్, రాంబాబు, సంజీవరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దెందులూరు : దెందులూరు బిఆర్‌డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి విద్యార్థిని కీర్తి ప్రియ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతలపూడి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ ఎన్‌జెఆర్.నరేంద్రకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడారు. పాత చింతలపూడి గ్రామంలో చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోదా నాగభూషణం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నేరాలు - ఘోరాలు

మద్యం షాపులో చోరీపై కేసు

టి.నరసాపురం :మండల కేంద్రమైన టి.నరసాపురం శివారులో ఉన్న మద్యం షాపులో చోరీ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... టి.నరసాపురం గ్రామ శివార్లలో శ్రీనివాస మద్యం షాపులో పెదవేగి మండలం దెందులూరు కృష్ణాపురం గ్రామానికి చెందిన కుప్పాల లోకేష్ కుమార్ గుమాస్తాగా పని చేస్తున్నాడు. ఈ నెల 9వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో మద్యం షాపు మూసివేసి తాళాలు వేసి ఇంటికి వెళ్లాడు. తిరిగి 10వ తేదీ ఉదయం 8:30 గంటలకు షాపు వద్దకు వచ్చి చూడగా మద్యం షాపు తాళాలు పగుల గొట్టి షాపులో ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం చేసి కంప్యూటర్ హార్డ్ డిస్క్‌తో పాటు మద్యం బాటిళ్ల కొంత నగదు సుమారు రూ.50వేలు విలువైన ప్రోపర్టీని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు గుర్తించిన గుమాస్తా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మహిళా సాధికారతకు బాటలు

ఒకేరోజు లక్షలాది మహిళలకు రుణాలు
జిల్లాలో రూ.131.82 కోట్ల రుణాల పంపిణీ
రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - ఏలూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మందికి ఒకేరోజు కోట్లాది రూపాయల రుణాలు ఇప్పించి మహిళల జీవనోపాధికి సాధికారతకు సిఎం చంద్రబాబు బాటలు వేశారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ లింకేజీ కింద రూ.1.43 లక్షల మంది మహిళలకు రూ.50 వేల నుంచి రూ.రెండు లక్షల వరకు మొత్తం రూ.1,876 కోట్లు రుణాలు అందించారన్నారు. స్త్రీ నిధి కింద మరో లక్ష మంది మహిళలకు రూ.లక్ష చొప్పున రూ.వెయ్యి కోట్లు అందించారన్నారు. పిఎం విశ్వకర్మ కింద వెయ్యి మందికి చేతివృత్తుల కోసం రూ.లక్ష చొప్పున రూ.పది కోట్లు

మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

అందించారన్నారు. చేయూత కింద 7,471 పట్టణ మహిళలకు రూ.50 వేల నుంచి రూ.రెండు లక్షల వరకు మొత్తం రూ.645.52 కోట్లు అందించారన్నారు. జిల్లాలో రూ.131.82 కోట్ల రుణాలను అందించినట్లు తెలిపారు. బ్యాంక్ లింకేజి కింద మహిళా సంఘాలకు రూ.106.12 కోట్లు, పిఎంఎజెఎవై పథకం కింద రూ.1.53 కోట్లు, పిఎం ఎఫ్ఎంఎఫ్-పిఎంఇజిపి కింద రూ.1.49 కోట్లు, మెప్మా ఆధ్వర్యంలో 181 మహిళా సంఘాలకు రూ.17.43 కోట్లు, మెప్మా ఆధ్వర్యంలో నూతనంగా వ్యాపారం ప్రారంభించుకున్న 350 మంది మహిళలకు రూ.5.25 కోట్లు అందించారన్నారు. మహిళలకు ప్రత్యేకించి బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్ ఉచిత శిక్షణతో పాటు జీవనోపాధి కోసం 4589 మంది మహిళలకు రూ.11.47 కోట్ల విలువైన కుట్టుమిషన్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒకేరోజు మహిళా సంక్షేమానికి లక్షలాది మహిళలకు రుణాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ అన్నారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి నేరుగా పాల్గొని ఫిర్యాదుదారుల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. 40 రోజుల తర్వాత పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం తిరిగి ప్రారంభం కావడంతో పెద్ద మొత్తంలో ఫిర్యాదుదారులు ఎస్‌పి కార్యాలయానికి చేరుకుని తమ తమ ఫిర్యాదులను అందించారు. ఫిర్యాదులపై స్పందించిన ఎస్‌పి సంబంధిత అధికారులతో ఫోన్లో సంభాషించి వారి ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు.

పిల్లల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

బుట్టాయగూడెం:బుట్టాయగూడెం సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ప్రాజెక్ట్ అధికారిణి వారి కార్యాలయాన్ని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయ ఆవరణను పరిశీలించి పలు దస్త్రాలను పరిశీలించారు. కార్యాలయ పరిధిలో నిర్వహిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలాన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ తులసి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

ముసునూరు :మహిళలను అందరూ గౌరవించాలని యుటిఎఫ్ స్టాఫ్ సెక్రటరీ జి.పద్మకిషోర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను, వంట ఏజెన్సీ వారిని, ఆయాలను ఘనంగా సన్మానించారు.

'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

వైసిపి అధినేత వైఎస్.జగన్ పిలుపు మేరకు ఈ నెల 12వ తేదీన జరిగే యువత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నూజివీడు మాజీ ఎంఎల్ఎ మేకా వెంకటప్రతాప్‌అప్పారావు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదీన జరిగే యువత పోరు కార్యక్రమానికి యువత, మహిళలు, విద్యార్థులందరూ కలిసి తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఏలూరు సిటీ : ఫీజు రీయంబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.4,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వైసిపి జిల్లా ఇన్‌ఛార్జి దూలం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏలూరులోని వైసిపి కార్యాలయంలో సోమవారం పత్రిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫైర్ స్టేషన్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం యువత పోరు పోస్టర్లను విడుదల చేశారు.

పది విద్యార్థులకు పరీక్ష భయాన్ని పోగొట్టాలి

విద్యాశాఖాధికారులకు జెడ్‌పి చైర్‌పర్సన్ పద్మశ్రీ సూచన

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

విద్యార్థులకు ప్రాక్టీస్ టెస్టులు, మాక్ పరీక్షలు నిర్వహించి పరీక్ష భయాన్ని పోగొట్టేలా చూడాలని విద్యాశాఖాధికారులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పద్మశ్రీ సూచించారు. ఏలూరులోని జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల విద్యాశాఖాధికారులతో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంట పద్మశ్రీ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల బలహీనతలు గుర్తించి వారికి ప్రత్యేకంగా మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. తరగతి గదుల్లో మిగిలిపోయిన సిలబస్‌ను పూర్తిచేసే దిశగా అదనపు తరగతులు, రెమిడీయల్ క్లాస్ నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రాక్టీస్ టెస్టులు, మాక్ టెస్టులు నిర్వహించి పరీక్షపై ఉన్న భయాన్ని పోగొట్టేలా

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఉపాధ్యాయులు చూడాలని కోరారు. తల్లిదండ్రులతో సమన్వయం పాటించి విద్యార్థుల మానసిక స్థితిని మెరుగుపరిచేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, డిప్యూటీ విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

ధరణి మోటార్స్ షోరూమ్ ప్రారంభం

ఏలూరు సిటీ : కస్టమర్లకు అందుబాటులో సేవలందించేందుకు ప్రతి 20 కిలోమీటర్లకు సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని ధరణి మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్లు తిరుపతిరావు, రాజారావు స్పష్టం చేశారు. నగరంలో మినీ బైపాస్ పక్కన పోస్టల్ కాలనీలో ధరణి మోటార్స్ షోరూమ్‌ను సోమవారం పియాగో జియో రీజనల్ మేనేజర్ అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్, తిరుపతిరావు, రాజారావులు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ధరణి మోటార్స్ షోరూమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, చింతలపూడి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆటో కొనుగోదారులకు సర్వీస్ అందుబాటులో ఉండే విధంగా ప్రతి 20 కిలోమీటర్లకు సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

కొల్లేరు ప్రాంత రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలి

కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి
పార్లమెంట్ సమావేశంలో ఏలూరు ఎంపీ మహేష్‌కుమార్

ప్రజాశక్తి ఏలూరు సిటీ

కొల్లేరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సోమవారం జరిగిన పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించారు. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజల జీవితాలు, జీవనోపాధి ఆధారపడి ఉందని, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉందని, దాదాపు నాలుగు నుంచి ఐదు లక్షల మంది ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, కొల్లేరు ప్రాంత రైతులు, ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ స్పీకర్‌కు విన్నవించారు.

దళారుల ప్రమేయం లేకుండా

ఆర్అండ్ఆర్ సర్వే గ్రామ సభలు నిర్వహించాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజిలో లబ్ధిదారుల గుర్తింపు, పరిహారం లెక్కింపునకు నిర్వహించే గ్రామ సభల్లో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారుల నుంచే వివరాలు సేకరించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సర్వేపై గ్రామ సభల నిర్వహణపై స్థానిక కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం ముంపు గ్రామాలలో అర్హులైన నిర్వాసితులను గుర్తించి, వారి సమస్యలు తెలుసుకుని, వారి భూమి, కట్టడాలు, పంట, చెట్లు, తదితరాలకు సంబంధించి పరిహారాలు లెక్కింపునకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా వివరాలు సేకరించి, నివేదికలు సమర్పించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అర్హులై, గతంలో చేసిన సర్వేలో తమ వివరాలు నమోదు కాని నిర్వాసితుల వివరాలను సేకరించాలని, వారికి చెల్లించాల్సిన పరిహారంపై నివేదికలు సమర్పించాలన్నారు. గ్రామసభలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి, నివేదికలు సమర్పించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రతి గర్భిణీ నెలకు ఒకసారి అయినా క్రమం తప్పకుండా వైద్యులచే వైద్య పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు. ఏలూరులోని తంగెళ్లమూడి వద్ద పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమం ప్రతి ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి నెల 9, 10వ తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గర్భిణీ నెలకు ఒకసారైనా వైద్యుల సలహాలు సూచనలు పొందాలని తెలిపారు. అనంతరం ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు మేనేజ్‌మెంట్ మార్బిడిటీ కిట్స్ వైద్యాధికారికి అందించారు.

రోగుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని టిడిపి మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలదేవి అన్నారు. కొయ్యలగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు వైద్యం అందడం లేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. కొయ్యలగూడెం ప్రభుత్వాసుపత్రికి వచ్చిన రోగులను జంగారెడ్డిగూడెం రిఫర్ చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు తాను ఆసుపత్రిని సందర్శించానని మేఘలాదేవి తెలిపారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని కొరతను భర్తీ చేసేందుకు సంబంధిత అధికారులు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లతో మాట్లాడి తక్షణమే సిబ్బందిని పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మానసిక ఒత్తిడికి గురవుతున్నామని వినతి

ముసునూరు : అధిక పని భారం, పని ఒత్తిడి వల్ల ఎన్నో మానసిక ఒత్తిడిలకు గురవుతున్నామని మండల పంచాయతీ కార్యదర్శులు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణకు పిజిఆర్ఎస్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ద్వారా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ పని వేళల్లో పని చేయడంతో పాటు, సెలవు రోజుల్లో కూడా ఫోన్ యాప్‌ల ద్వారా పనిచేసే పరిస్థితితో మానసిక ఒత్తిడికి గురవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శి సంఘం ఉపాధ్యక్షులు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎం.నీరజ నాయుడు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండినవారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాలి

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్ట్‌లో ముంపు గ్రామ నిర్వాసిత గ్రామాలను ఖాళీ చేసిన నాటికి 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని ఆదివాసీ మహాసభ అధ్యక్షులు మిడియం వెంకటస్వామి, అడ్వకేట్ బాబ్జిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయానికి మండలంలోని కొండ్రుకోట, కొరుటూరు, తూటిగుంట పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మిడియం వెంకటస్వామి, అడ్వకేట్ బాబ్జిలు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ ఇచ్చేంత వరకు పోరాడుతూనే ఉండాలని పిలుపునిచ్చారు. నిర్వాసిత సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ సాయిరాజుకు వినతిపత్రం అందించారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, అడవినెక్కలం

టెండరు ప్రకటన

తేది.07-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, అడవినెక్కలం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 18-03-2025వ తేదీ ఉదయం 11.00 గంటలకు అడవినెక్కలం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 3.00 గం॥లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుధ్య సిబ్బంది	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పంపు ఆపరేటర్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	ఎలక్ట్రీషియన్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **షేక్ నిషాకలి**
గ్రామపంచాయితీ కార్యదర్శి, అడవినెక్కలం, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **వేము రాజు**
సర్పంచ్, అడవినెక్కలం గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, దాకరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.03/2025 తేది.10-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, దాకరం గ్రామపంచాయితీ నందు 2025 - 26 సం॥లు అనగా ది. 01-04-2025 తేది నుండి ది. 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించు నిమిత్తం టెండర్లు పిలవడమైనది. టెండరు ది. 14-03-2025 తేది సాయంత్రం 4.00 గం॥లోగా గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని లేదా రిజిష్టర్ పోస్ట్ ద్వారా గాని అందజేసి రూ.50/- లు టెండరు డిపాజిట్ (ఒక్కొక్కరికి) చెల్లించి రశీదు పొందవలెను.

వ.నెం.	పని వివరము	కావలసిన వ్యక్తులసంఖ్య
1	పారిశుధ్య నిర్వహణ, వీధులు ఊడ్చుట, డ్రైన్లు శుభ్రపరుచుట SW Pc షెడ్ వద్ద పనిచేయుట	2
2	రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ-మోటరు స్విచ్ ఆపరేటర్ పైపు లైను రిపేరు మరియు ఓ హెచ్ ఎస్ ఆర్ లు శుభ్రపరుచుట మరియు క్లోరినేషన్	1
3	వీధి విద్యుత్ దీపముల నిర్వహణ	1

టెండరు దరఖాస్తు ఫారం మరియు టెండరు దాఖలు చేయుటకు గాను నియమావళి మరియు ఇతర విషయముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయితీ దాకరం వారి నుండి పూర్తి వివరములు పొందగలరు.

సం/- **శ్రీ జాస్తి రాఘవేంద్రరావు**
సర్పంచ్, దాకరం గ్రామపంచాయితీ

సం/- **శ్రీ ఎల్. శివనాగేశ్వరరావు**
పంచాయితి కార్యదర్శి, దాకరం గ్రామపంచాయితీ

నోట్: గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.

గ్రామపంచాయతీ కార్యాలయము, పేరూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.02/2025 తేది.10-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పేరూరు గ్రామపంచాయితీ నందు 2025 - 26 సం॥లు అనగా ది. 01-04-2025 తేది నుండి ది. 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించు నిమిత్తం టెండర్లు పిలవడమైనది. టెండరు ది. 14-03-2025 తేది సాయంత్రం 4.00 గం॥లోగా గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని లేదా రిజిష్టర్ పోస్ట్ ద్వారా గాని అందజేసి రూ.50/- లు టెండరు డిపాజిట్ (ఒక్కొక్కరికి) చెల్లించి రశీదు పొందవలెను.

వ.నెం.	పని వివరము	కావలసిన వ్యక్తులసంఖ్య
1	పారిశుధ్య నిర్వహణ, వీధులు ఊడ్చుట, డ్రైన్లు శుభ్రపరుచుట SW Pc షెడ్ వద్ద పనిచేయుట	1
2	రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ-మోటరు స్విచ్ ఆపరేటర్ పైపు లైను రిపేరు మరియు ఓ హెచ్ ఎస్ ఆర్ లు శుభ్రపరుచుట మరియు క్లోరినేషన్	1
3	వీధి విద్యుత్ దీపముల నిర్వహణ	1

టెండరు దరఖాస్తు ఫారం మరియు టెండరు దాఖలు చేయుటకు గాను నియమావళి మరియు ఇతర విషయముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయితీ పేరూరు వారి నుండి పూర్తి వివరములు పొందగలరు.

సం/- **శ్రీమతి పుట్టి మాధవీ రాణి**
సర్పంచ్, పేరూరు గ్రామపంచాయితీ

సం/- **శ్రీ జి. రమేష్**
పంచాయితీ కార్యదర్శి, పేరూరు గ్రామపంచాయితీ

నోట్: గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.

గ్రామపంచాయతీ కార్యాలయము, పెయ్యేరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.04/2025 తేది.10-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెయ్యేరు గ్రామపంచాయితీ నందు 2025 - 26 సం॥లు అనగా ది. 01-04-2025 తేది నుండి ది. 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించు నిమిత్తం టెండర్లు పిలవడమైనది. టెండరు ది. 15-03-2025 తేది సాయంత్రం 4.00 గం॥లోగా గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని లేదా రిజిష్టర్ పోస్ట్ ద్వారా గాని అందజేసి రూ.50/- లు టెండరు డిపాజిట్ (ఒక్కొక్కరికి) చెల్లించి రశీదు పొందవలెను.

వ.నెం.	పని వివరము	కావలసిన వ్యక్తులసంఖ్య
1	పారిశుధ్య నిర్వహణ, వీధులు ఊడ్చుట, డ్రైన్లు శుభ్రపరుచుట	2
2	క్లాప్ మిత్ర గ్రామములోని చెత్త తరలింపు SW Pc షెడ్ నిర్వహణ	4
3	చెత్త వ్యాన్ డ్రైవర్ - చెత్తబండి నడుపుట	1
4	మోటారు స్విచ్ ఆఫరేటరు ఓ హెచ్ ఎస్ ఆర్ శుభ్రపరుచుట, క్లోరినేషన్, మంచినీటి సరఫరా పథకము నిర్వహణ	2
5	వీధి విద్యుత్ దీపముల నిర్వహణ	1

టెండరు దరఖాస్తు ఫారం మరియు టెండరు దాఖలు చేయుటకు గాను నియమావళి మరియు ఇతర విషయముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయితీ పెయ్యేరు వారి నుండి పూర్తి వివరములు పొందగలరు.

సం/- **శ్రీమతి అల్లు సుశీల**
సర్పంచ్, పెయ్యేరు గ్రామపంచాయితీ

సం/- **శ్రీ జి. రమేష్**
పంచాయితీ కార్యదర్శి, పెయ్యేరు గ్రామపంచాయితీ

నోట్: గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.

PUBLIC NOTICE

This Public Notice to given on Behalf of my client Smt. Korapati Veera Kumari, W/o korapati Venkata Subbarao, R/o. Atchannapalem (V), Nallajerla (M), E.G. as Follows.

My Client Lost the Link of Documents of Regd. Gift deed Doc.No. 1666/2025 i.e. Gort. Patta issued in the Name of Deceased Gorapati Yeswatnam While She was travelling to Tadepalligudem. Therefore this public notice is issued to all that any body was in the Possession of the said Original document they shall come Forward with documentary Proof with in 7 days from date of this notice to under Signed Else of Shall Dee med that they are no Claims (OR) Objestions Over the Seheduled Properly and Transctions will be Proceed with

PAMMI VNV BHADRUDU,
Advocate
Tadepalligudem

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం, నడిపూడి గ్రామానికి చెందిన బాలం మహాలక్ష్మి, భర్త: కుడిపూడి లక్ష్మీనారాయణ, డోర్ నెం. 2-87 నకు చెందిన **M6096170** నెంబర్ గల పాస్‌పోర్ట్ విశాఖపట్నం వారు 06-02-2015న జారీ చేసిన పాస్‌పోర్ట్ పోయినది. నడిపూడి నుంచి జిరాక్స్ నిమిత్తం పెనుగొండ మోటర్ సైకిల్‌పై వెళుతుండగా పాస్‌పోర్ట్ కలిగిన కవరు మార్గమధ్యలో పడిపోయినది. ఆ కవరులో విశాఖపట్నం వారి జారీ **M6096170** **ఒరిజినల్ పాస్‌పోర్ట్** కలిగి ఉంది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌ను సంప్రదించగలరు.

బాలం మహాలక్ష్మి
భర్త: కుడిపూడి లక్ష్మీనారాయణ,
డోర్ నెం. 2-87, నడిపూడి,
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా
ఆంధ్రప్రదేశ్, పిన్. నెం: 534326
సెల్: 95500 83497

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పాలకొల్లు వారి కోర్టులో

O.S. No. 58/2021

Between:

కానుమిల్లి వెంకట నారాయణ (Died) వగైరా ...Plaintiffs

Vs

1. శెనగళ్ళ రాధా కృష్ణవేణి @ కృష్ణవేణి
2. ఉప్పలపాటి అన్వేష్ ...Defendants

To:

D-2 : ఉప్పలపాటి అన్వేష్, S/o. ఫకీరు, వయస్సు 38, బ్యాంక్ కాలనీ చివర, గుణం నాగబాబు గారి ఇంటివద్ద, పాలకొల్లు, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా సమనులు పంపించినప్పటికిన్నీ అవి మీకు అమలు జరగనందున, ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల **ది. 07-04-2025 తేదిన ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి, మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షములో తదుపరి గ్రంథము జరుపబడును.

(శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం)

జి.వి. సుబ్బారావు M.Sc., B.L.,
అడ్వకేట్
వెలమగూడెం, పాలకొల్లు
సెల్: 98494 18841

పాలకొల్లు
ది. 10-03-2025

దస్తావేజు పోయినది

నా క్లైయింటు నాకు ఇచ్చిన సంజాయిషి ప్రకారం: తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అచ్చన్నపాలెం గ్రామ కాపురస్థులైన కొరపాటి వెంకట సుబ్బారావు గారి భార్య వీరాకుమారి అభ్యర్ధన:

పై గ్రామంలోని R.S.No. 323/331 లోని Door No. 2-103 గల R.C.C. బిల్డింగ్ వారికి వారి సోదరుడు మరియు తల్లి గారి ద్వారా Gift Settlement దస్తావేజు ద్వారా వారికి వచ్చియున్నది. దానికి లింక్ డాక్యుమెంట్ అయినటు వంటి ప్రభుత్వ పట్టా అనగా తహశీల్దారు నల్లజర్ల మండలం ద్వారా వారి తండ్రి గారైన గారపాటి ఏసురత్నం గారికి పై తెలిపిన స్థలం రిత్యా ఇవ్వబడిన పత్రం, కొన్నిరోజుల క్రితం తన స్వగృహం అచ్చన్నపాలెం నుండి తాడేపల్లిగూడెం వెళ్ళుతుండగా పోగొట్టుకొనియున్నారు. కావున ఆ పత్రము ఎవరికైనా దొరికిన యెడల నా క్లైయింటుకు అందజేయగలరు.

P.V.N.V.BHADRUDU
Advocate
Tadepalligudem
Mob No. 77023 11197